**వాతావరణం చాలా ఆహ్లాదంగా ఉంది. ఆకుపచ్చని లాన్‌లో బార్డర్‌గా ఉన్న మొక్కలకు పూచిన రంగు రంగుల గులాబీలు చిరుగాలికి నాట్యం చేస్తున్నాయి.**

దూరంగా పార్కు ప్రక్కనించి ప్రవహిస్తున్న చిన్న పిల్లకాలువ లోని నీరు సూర్యోదయపు నీరెండలో వెండినీరులా తళుకులీనుతూంది. విండో లోంచి బయటకు చూస్తూ వీల్ చేర్‌లో కూర్చున్న "డెబ్బీ"కి కాసేపు అలా తిరిగి వస్తే బాగుండుననిపించింది.

కానీ తనను మోస్తున్న వీల్ చేర్ నడవలేని కాళ్ళను వెక్కిరించినట్లనిపించింది. ఆ రోజు గుర్తొచ్చి కళ్ళల్లో గిర్రున నీరు తిరిగింది డెబ్బీకి. ఆ రోజు తన బర్త్ డే. సాయంత్రం కొత్తబట్టలు కట్టుకుని కేక్ తయారుచేసి తన భర్త క్రిష్టఫర్ కోసం ఎదురుచూస్తూ కూర్చుంది. తలుపు తట్టిన చప్పుడై పైనుండి ఆత్రంగా మెట్లు దిగబోయిన తను హఠాత్తుగా నడకరాక పడిపోయింది. ఏమైందీ అర్థంకాని క్రిష్టఫర్ డాక్టర్ను

# మనిషికి అందం మనసు



పిలిపించాడు. డాక్టర్ వచ్చి చెప్పాడు అది మల్టిపుల్ స్క్లెరోసిస్ (Multiple Selorsis) అని. ఆ మాట వినగానే తన గుండె ఎందుకాగిపోలేదో ఇప్పటికీ అర్థం కాదు. తనకు ఆ రోజు పుట్టినరోజు బహుమతిగా విధి తనకు వీల్‌చేర్ బహూకరించింది. ఆ రోజు నుండే చీకటైపోయింది తన జీవితం. తన కాళ్ళు పడిపోయిన కొద్దిరోజులకే తనపై విసుగు పుట్టిన క్రిష్టఫర్ మరో అమ్మాయిని చూసుకుని తనను వదిలేసి వెళ్ళిపోయాడు.

వాచర్లహేము

లెటర్ బాక్స్ చప్పుడు డెబ్బీ ఆలోచనల కంతరాయం కల్గించింది. వీల్‌చేర్ నెట్టుకుంటూ వెళ్ళిన డెబ్బీని ఒక ఎయిర్ మెయిల్ లెటర్ ఆకర్షించింది. ఎప్పుడూ ఏవో బిల్స్ తప్ప లెటర్స్ రావు తనకు ఈ ఎయిర్ మెయిల్ ఎక్కడిదబ్బా అనుకుంటూ లెటర్ తీసుకున్న డెబ్బీ అడ్రస్‌లో తన పేరు చూసి మరింత ఆశ్చర్యపోయింది. "సీత" అని వ్రాసి బ్రాకెట్లో "డెబ్బీ" అని వ్రాసి వుంది. ఆమె మనసులో ఏదో మెరుపు సీత.... సీత ... ఆమె పెదవులు అక్షరాలను కూడబలుక్కుంటూ చదువుతున్నాయి. ఆమె మనస్సు గిరుక్కున ఇరవై ఏళ్ళ క్రిందికి వెళ్ళింది. మూసుకున్న ఆమె కళ్ళల్లో "శ్రీరామ్" మెదుల్తున్నాడు. "సీత" అది శ్రీరామ్ పెట్టుకున్న పేరు. ఎప్పటి శ్రీరామ్! ఎంత మంచి శ్రీరామ్! శ్రీరామ్‌తో పరిచయం కళ్ళకు కట్టినట్లైంది డెబ్బీకి.

తనకు అప్పుడు పదహారేళ్ళు స్కూలు అయిపోయి కాలేజీకి వెళ్ళాల్సిన సమయం. కానీ ఇక డెబ్బీని పోషించడం తమ వలన కాదని చదువు మానేసి ఎక్కడైనా పని చూసుకోమని చెప్పారు. మధ్యతరగతి కుటుంబీకులైన డెబ్బీ తల్లిదండ్రులు. ఏ బాధ్యతా లేకుండా ఆడుతూ పాడుతూ ఉండిన తనకు ఒకేసారి తన పోషణా భారం తనపైనే పడటంతో ఇష్టం లేకపోయినా తమ ఇంటికి దాదాపు మూడు మైళ్ళదూరంలో ఉన్న క్యాంటీన్‌లో వెయిట్రెస్‌గా చేరింది. ఆ పక్కనే ఉన్న "వాక్సాల్" కార్ల ఫ్యాక్టరీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీరామ్ రోజూ క్యాంటీన్‌కు వచ్చేవాడు. అప్పుడే పరిచయమైందామెకు అతడితో.

మధ్యాహ్నం నాలుగ్గంటలకే చీకటైపోయే శీతాకాలం సాయంత్రాలు ఇంటికెళ్ళడానికి బస్‌స్టాప్ దగ్గర నిల్చున్న అరగంట సేపూ గడ్డ కట్టించే చలిగాలి నరకంలా ఉండేది డెబ్బీకి. ఒక రోజు విపరీతంగా మంచుకురుస్తోంది. బస్‌స్టాండ్‌లో ఎవ్వరూ లేరు రోజూ టైమ్‌కు వచ్చే బస్ ఆరోజు ఎంతకీ రావడం లేదు. విపరీతమైన చలికి పాదాలు, అరచేతులు కొంకర్లుపోయి స్పర్శజ్ఞానం కోల్పోయి నొప్పి పెడుతున్నాయి. గాలి వీల్చినా ఆచలికి ముక్కు మండుతోంది. ఆ చలి బాధకు దుఃఖం వస్తూంది డెబ్బీకి. ఆసమయంలో డ్యూటీ అయిపోయి ఇంటికి వెళ్తూ వణికిపోతున్న డెబ్బీని చూసి కారు ఆపి లిఫ్ట్ ఇస్తానన్న శ్రీరామ్ ఆపద్బాంధవుడిలా కన్పించాడామెకు. ఆనాటి నుండీ ప్రతిరోజూ ఆమె ఇంటికి వెళ్ళే సమయానికి ఏదో విధంగా వీలు చూసుకుని వచ్చి లిఫ్ట్ ఇచ్చేవాడు. అందంగా చలాకీగా నీలి కళ్ళతో పలకరించే డెబ్బీ ఆకర్షించిందతడిని. తనను పెళ్ళిచేసుకోమన్న శ్రీరామ్‌పై ఏవిధమైన అభిప్రాయమూ కల్గలేదామెకు. ఆమెకు తెల్సు తన అందం అతడిని ఆకర్షిస్తూందని కాని తను మాత్రం కేవలం డబ్బుకోసం, తనకు జాబ్ చేయాల్సిన అవసరం లేకపోవడం కోసం అతడితో పెళ్ళికి ఒప్పుకుంది. ఆ సమయంలో అతడి నలుపు రంగు గురించి కానీ అతడి అనాకారితనం గురించి గానీ ఆలోచించలేదామె

డెబ్బీతో పెళ్ళైన శ్రీరాం ఆనందానికవధుల్లేవు. తనకు సీతారాముల దాంపత్యం ఆదర్శమని డెబ్బీకి "సీత" అని పేరు మార్చాడు.

తన అలంకరణ సామాగ్రి కోసం, ఫ్రెండ్స్‌తో పార్టీలకు ఎంత డబ్బు ఖర్చు చేసినా ఇదేమని ఏనాడూ అడగని శ్రీరాం కోసం కష్టపడి తెలుగు వ్రాయడం, చదవడం, మాట్లాడటం నేర్చుకుంది.

అయిదేళ్ళ శ్రీరాం సాహచర్యం విసుగు కల్గించలేదు సీతకు. కానీ నూతనత్వం కన్పించలేదు. ప్రతిరోజూ ఒకేలాగ గడిచేది క్రమ క్రమంగా డబ్బుమోజులో దిగిపోయిన సీతకు శ్రీరాం నలుపురంగు, ఆకర్షణీయంగా లేని రూపం కొట్టొచ్చినట్లు కన్పించసాగాయి. తెల్లగా అందంగా ఉన్న తన ప్రక్కన నల్లగా అంద విహీనంగా ఉన్న అతడు తగడన్పించేది. ఎలా తిరిగినా ఏం చేసినా పల్లెత్తుమాట అనని అతడి మంచితనం చేతగాని తనంగా, తెలివితక్కువ తనంగా చాదస్తంగా అన్పించసాగాయి.

ఆరోజు సీత పుట్టినరోజు. తనకొలీగ్స్ సీత ఫ్రెండ్స్ అందరినీ పిల్చి పార్టీ అరేంజ్ చేశాడు శ్రీరామ్. సీత కోసం ఇండియా నుండి ప్రత్యేకంగా ఎర్ర జరీ బోర్డర్ గల తెల్లబనారస్ సిల్క్ చీర

తెప్పించాడు. ఆ ఒక్కరోజు తనకిష్టమైన విధంగాఅలంకరించుకోమని కోరాడామెను. ఆ చీర చూసిన సీత అభ్యంతరం చెప్ప లేదు ఆమె రంగుకీ, ఎత్తుకీ, ఆచీర చాలా అందంగా సరిపోయింది పొడుగ్గా పెంచు కున్న జుట్టు జడ అల్లుకుని బొట్టు, కాటుక ఎర్రని గాజులు. జడలో ఎర్రగులాబీ, ముత్యాల సరంతో అందంగా అప్సరసలా. తెల్లగులాబీలా ఉందామె.

ఆ అలంకరణలో తనసీతను చూసు కుని ఎంతగానో పొంగిపోయాడు శ్రీరాం.

ఆరోజు పార్టీలో తన కొలీగ్ పీటర్‌ను సీతకు పరిచయం చేశాడు శ్రీరాం.

శ్రీరాం తన అందాన్నెంత మెచ్చు కున్నా నిర్లిప్తంగా ఉండిపోయిన సీత మనసు "హౌ బ్యూటిఫుల్ యు ఆర్" అంటూ మెరిసే కళ్ళతో షేక్ హ్యాండ్ ఇస్తూన్న పీటర్ మాటలకు ఝల్లుమన్నది సీత మనసు. ఆ తర్వాత కూడా పదేపదే అతడి మాటలే మార్మోగసాగాయామె చెవుల్లో కళ్ళు మూసినా తెరిచినా పీటర్ అందమైన రూపం కదలాడసాగిందామె కళ్ళల్లో. ఎన్నిసార్లు విదిలించుకున్నా మళ్ళీ మళ్ళీ అతడి రూపమే ప్రత్యక్షమయ్యే దామె మనసులో. పీటర్ కూడా ఏదో సాకుతో తరచుగా ఆమెను కలుస్తుండే వాడు. అతడి మాటకారితనం అధికంగా ఆకర్షించేవి సీతను. ఏ విషయమైనా ఎదుటి వాళ్ళను ఆకట్టుకునే విధంగా చెప్పడం అతడికి మాత్రమే వచ్చినకళ. అతడితో మాట్లాడుతున్నంతసేపూ అదో విధమైన పరవశత్వం ఆవహించేదామెను శ్రీరాం పక్కనున్నాడన్న ధ్యాసే ఉండేదికాదు. పీటర్ చెప్పిన వాటన్నింటికీ మంత్ర



విజయవాడ హనుమంతరాయ గ్రంథా లయంలో ఇటీవల జరిగినచిరంజీవి పోపూరి వెంకట రాఘవన్ నృత్య ప్రదర్శన

ముగ్ధలా తలూపుతూ కావాలని అన్నీ అడిగి మాట్లాడిస్తూ. తను మాట్లాడిస్తే చాలు విసుక్కునే సీత మనసు అర్థం చేసుకోలేనంత తెలివి తక్కువవాడు కాడు శ్రీరాం. కానీ తన మితభాషిత్వానికి తనను తాను నిందించుకునేవాడు తప్పితే ఏనాడూ సీతను నిందించేవాడు కాదు. ఇంగ్లీష్ వాళ్ళలాగా నిముషానికోసారి "ఐ లవ్ యు" అనడంగానీ, ప్రతి చిన్న విష యాన్నీ కావాలని గోరంతలు కొండంతలు చేసి పొగడడం కానీ చేతకాదు శ్రీరాంకు. అతడి మనసు నిండా సీతపై నిష్కల్మష మైన ప్రేమ తప్పితే సీత నాకర్షించుకునే విధం తెలియదు.

ఒకరోజు సీత ప్రెగ్నెంట్ అని పీటర్ మాటల ద్వారా తెలిసిన శ్రీరాం మనసు ముందుగా సీత తనకు చెప్ప కుండా పీటర్‌కు చెప్పినందుకు చిన్న బోయింది. కానీ అంతలోనే తనకు చెప్పాలంటే ఆమెకు సిగ్గని సరిపెట్టు కున్నాడు. ఇంటికి వెళ్ళే దారిలో సీతకు ఇష్టమని స్ట్రాబెర్రీస్ కొని తీసుకెళ్ళిన శ్రీరాం. "మీకన్నా ముందే పీటర్ తెచ్చాడు బోలెడన్ని స్ట్రాబెర్రీస్. మళ్ళీ మీరెందుకు తెచ్చారు?" అని విసుక్కుంటూన్న సీత మాటలు శరాఘాతంలా తాకాయి అతడికి. రోజు రోజుకీ సీత మాటలు, ప్రవర్త నతో క్రుంగి పోసాగాడు. అంతలోనే పాప పుడితే సీత మారుతుందనే ఆశతో సరిపెట్టుకునే వాడు తనకుతానే ఏ పనీ చెయ్యనివ్వకుండా అపురూపంగా చూసు కునే అతడి ప్రవర్తనఆమెకు చాదస్తంగా కన్పించేది.

పాప పుట్టిన రోజు సంతోషంగా హాస్పిటల్‌కు వెళ్ళిన శ్రీరాంకు నీర సంగా పడుకున్న సీతను చూస్తే జాలే సింది. నెమ్మదిగా బేబీ కాట్‌లో పడు కున్న పాప నెత్తుకుని అటు తిరిగి పడు కున్న సీత ప్రక్కనే కూర్చుంటూ ఒక చెయ్యితో ఆమె తల నిమురుతూ "పాపను చూశావా సీతా" అని అడిగాడు శ్రీరాం. కనీసం ఇటు తిరిగైనా చూడకుండా "మీ పోలికలతో పుట్టింది కదూ మీరే చూసు కోండి బాగా" అన్న సీత మాటలు బుల్లెట్‌లా దూసుకు పోయాయతడి మన సులో. ఎప్పుడూ లేనంత నిస్పృహ ఆవ రించిదతడిని. గుండెను పిండివేసే చెప్ప రాని బాధ. జాలిగా పాపకేసి చూసి పాపను కాట్‌లో జాగ్రత్తగా పడుకోబెట్టి నెమ్మ దిగా నిష్క్రమించాడా గదిలోంచి.

పాప పుట్టిన నెల రోజులకే కన్నబిడ్డ అనే మమకారం, పసిగుడ్డు అనే కరుణ అయినా లేకుండా పాపను శ్రీరామ్‌కే వదిలేసి పీటర్‌తో వెళ్ళి పోయింది సీత. మళ్ళీ "డెబ్బీ"గా మారి.

సీత చేసిన అవమానానికి కుంగి పోయిన శ్రీరాం, ఆ చేదు జ్ఞాపకాలతో ఇంగ్లండ్‌లో ఉండలేక ఇండియా వెళ్ళి పోయాడు. కొన్ని నెలల్లోనే తెలిసిపోయింది



# అఖిల భారత నాటికల పోటీలు

శ్రీ నన్నపనేని వెంకటరావు మెమోరియల్ నాటిక, నాటక కళా పరిషత్, 1985 జనవరి 28 నుంచి 31 వరకు తెనాలిలో నాలుగవ అఖిల భారత స్థాయి తెలుగు నాటికల పోటీలు నిర్వహించనున్నది. పోటీలలో పాల్గొనదలచిన ఔత్సాహిక సమాజాలు డిసెంబర్ 12లోగా తమ దరఖాస్తులు పంపాలి. దరఖాస్తుఫారం, నిబంధనావళి, ఇతర వివరాలకు "ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ వి ఆర్. నాటక కళా పరిషత్, క్రాంతి స్టూడియో, నెహ్రూ రోడ్డు, తెనాలి-1" అన్న చిరునామాకు వ్రాయాలి.

## కవులకు విజ్ఞప్తి

సాహిత్య సమారాధనలో కవులను, రచయితలను ప్రోత్సహించడానికై

## సమాచారము

"శ్రీ కాట్రగడ్డ" అభిమాన ప్రచురణలుగా 1984లో ఆచార్య తిరుమల, తిరునగరి, నాగభైరవ కవితా సంకలనాలు ప్రచురించి ఉచితంగా పంపిణీ చేశాం. 1985లో కూడా ముగ్గురు కవుల సంపుటాలను ప్రచురించి ప్రోత్సహించదలిచాం. అత్యాధునిక రచనలను పరిశీలనార్థం 1985 మే 30వ తేదీలోగా "శ్రీ కాట్రగడ్డ" 24ఎ-10-4, అశోక్‌నగర్, ఏలూరు-534 002, ఆంధ్రప్రదేశ్" చిరునామాకు పంపాలి.

## కార్టూన్ల పోటీ

సింహపురి వ్యంగ్య చిత్రకారుల సమాఖ్య తరపున జనవరి- 85లో కార్టూన్ల పోటీ, ఎగ్జిబిషన్ జరుగుతాయి.


వివరాలకు స్టాంపులంటించిన చిరునామా కలిగిన కవరుతో 84 డిసెంబర్ ఆఖరులోగా వ్రాయగలరు.

చిరునామా : ఎన్. శ్రీధరనాయుడు కారూనిస్ట్, 23-697 అరిగెలవారి వీధి, వత్తేఖాన్ పేట, నెల్లూరు—524 003.

డెబ్బీకి పీటర్ తనపై చూపించేది కేవలం ఆకర్షణమాత్రమేనని ప్రేమ ఏ మాత్రం కాదని పీటర్ పెళ్ళిచేసుకోబోయే అమ్మాయి వేరే ఉందని, తనను పెళ్ళి చేసుకొమ్మని ఎంత బ్రతిమాలినా ఒప్పుకోలేదు పీటర్. పీటర్ కోసం శ్రీరాంను వదులుకున్న డెబ్బీని మరో అమ్మాయికోసంవదిలేశాడు పీటర్. అప్పుడు తెలిసింది డెబ్బీకి తన కోసం శ్రీరాం ఎంత బాధ పడ్డాడో.

తర్వాత చాలా కాలం ఒంటరిగా పీటర్‌ను మర్చిపోలేక గడిపిన డెబ్బీ, శ్రీరాంను పెళ్ళిమాత్రంచేసుకుని, పీటర్‌కే మనసిచ్చిన డెబ్బీ ఒంటరితనం భరించలేక తోడుకోసం, కేవలం తోడు కోసం భార్య చనిపోయిన క్రిస్టఫర్‌ను పెళ్ళి చేసుకుంది. కొన్నాళ్ళు ప్రశాంతంగా గడిచిన జీవితం తనకు "మల్టిపుల్ స్క్లెరోసిస్" రావడంతో క్రిస్టఫర్ వెళ్ళిపోయి, అవిటితనంతో పాటు భరించరాని ఒంటరితనం తోడుగా మిగిలింది తన కళ్ళలోంచి జారి చేతిపై పడిన కన్నీటి చుక్కలతో ఆలోచనల్లోంచి తేరుకున్న డెబ్బీ ఆత్రంగా కవర్ చించింది. ముత్యాల్లాంటి తెలుగక్షరాలు. ఏనాడో నేర్చుకున్న తెలుగు. ప్రతిఅక్షరం గుర్తు చేసుకుంటూ పెట్టిపెట్టి అదురుతున్న పెదవులతో ఉద్వేగంతో పట్టరాని ఆనందంతో నీళ్ళు నిండిన కళ్ళతో మసకగా కన్పిస్తూన్న అక్షరాలను కళ్ళు తుడుచుకుంటూ చదువుకోసాగింది "అమ్మా" "అ....మ్మ" అబ్బ ఎంత కమ్మని పదం "అమ్మ" అంటే అంటే తనపాప అనాడు తను నిర్దాక్షిణ్యంగా పీటర్ ఆకర్షణకు లోబడి తన చిన్నారి పాపను రోజుల పసికందును విడిచేసి వచ్చిన తన బిడ్డ 'ఓహ్! శ్రీరామ్! నువ్వు పెంచావా! ఆ పాపను' కళ్ళ నుండి అశ్రువులు జలజలా రాలాయి. కళ్ళు తుడుచుకుని ఉత్తరమంతా పదే పదే చదువుకోసాగింది

"అమ్మా! అమ్మ అంటే ఫొటోలో తప్ప చూడని నేను అమ్మ ప్రేమ ఎలా ఉంటుందో తెలియని నేను "అమ్మా" అని సంబోధిస్తూ ఈ లేఖ వ్రాస్తుంటే చాలా గమ్మత్తుగా క్రొత్తగా ఉంది. అయిదేళ్ళ నాన్న సాహచర్యంలో తెలుగు వ్రాయడం చదవడం నేర్చుకున్న నీకు "అమ్మ" అనే పదానికి అర్థం తెల్సుకదూ! అంటే ఈ పాటికి నేనెవరో నీకు అర్థమయ్యే ఉంటుంది అయినా! కన్న బిడ్డ అనే మమకారం, జాలి అయినా లేకుండా ప్రతిక్షణం తల్లి అవసరమయ్యే ఆ వయసులో నీ స్వార్థం కొరకు జీవితాన్నే నీకర్పించిన భర్తనూ, కన్న బిడ్డనూ వదిలేసి నీ జాతి యువకుడితో వెళ్ళిపోయిన నీవు నన్ను మర్చిపోయినా ఆశ్చర్యం లేదు. కాని ఆ చేదు జ్ఞాపకం నీ మనసులో ఏ మూలో దాక్కుని ఉంటుందని నాకు ఖచ్చితంగా తెలుసు. ఇన్నాళ్ళుగా అనుకున్నాను నేను తల్లిప్రేమను కోల్పోయానని కానీ ఇప్పుడు నేనో చిన్ని పాపకు తల్లిని అయ్యాక తెలిసింది మాతృత్వంలోని మధురిమ. ఆ మధురిమను కోల్పోయావు నీవని. ఆకలేసిన పసిపాపకు పాలిస్తున్న



ప్పటి తృప్తి, తనను చూడగానే కేరింతలు కొడుతూ పలకరిస్తూన్నట్లు, నవ్వుతూ ఎత్తుకోమని చేతులు చాపినప్పటి దివ్యానుభూతి, తనను మొదటిసారిగా పిలిచిన "అమ్మా" అనే పిలుపు విన్నప్పటి పరవశత్వం ఇవేమీ తెలియవు నీకు. మాతృత్వం మాత్రమే కాదు, దాంపత్య విలువలు కూడా తెలియని దురదృష్టవంతురాలివి నీవు. మా దేశంలో మనిషి మనసు ఒకరికే అంకితం. ఒకసారి పెళ్ళి అయితే జీవితాంతం కలిసిఉంటాము. కేవలం ఆర్థిక సుఖాలకోసం అర్రులు చాస్తూ మనసులేని పెళ్ళి చేసుకుని మరొకరి వెంట అవకాశం వస్తే వెళ్ళిపోయే వ్యవస్థ కాదు మాది. ఆర్థిక సుఖాలకతీతమైన మమతాను బంధాలెంత మాధుర్యమో ఆలోచించు.

నీలాగ నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. నీగురించి ఎప్పుడూ తల్చుకుంటూ ఉంటారు. నీమీద ఆయనకెన్నడూ కోపం లేదు. మిగిలింది జాలి మాత్రమే. నీకు మాత్రమే ఇచ్చిన ఆయన మనసుకు దగ్గరగా మరే స్త్రీ రాలేక పోయింది. దాదాపు ఇరవై రెండేళ్ళ క్రితం మీ పెళ్ళయిన అయిదేళ్ళకి నాన్న ఇండియన్ అనీ. నల్లగా ఉంటాడనీ తెలిసిందా? ముందే తెల్సినా అవసరం కోసం నాన్నను పెళ్ళి చేసుకున్నావు. అవకాశం వచ్చింది కదా అని వదిలేశావు. కానీ ఆయనకు తోడుగా నన్ను. నాకు రక్షణగా నాన్నను వదిలేసినందుకు నేనిద్దరం కృతజ్ఞులం. ఇప్పటికి ఇద్దరు ఇంగ్లీషు భర్తలను మార్చిన నీకు అర్ధమయ్యే ఉంటుంది నల్లని మానాన్న మనసు ఎంత తెల్లనిదో తెల్లని నీ భర్తల మనసు ఎంత కారు నలుపో!

నీకు పనికి రాని నేను. నీ జీవకాలం నుండి పారిపోవాలని ఇండియా తిరిగి వచ్చిన నాన్నకు సర్వస్వమూ అయ్యాను. ఎంతో కష్టపడి సంపాదించిన చిన్న ఉద్యోగంతో నాకేలోటూ రాకుండా పువ్వులా చూసుకున్నారు. తల్లి. తండ్రి. గురువు. స్నేహితుడు అన్నీ నాన్నేనాకు. ఆయనలో నీవు చూడలేని దైవాన్ని నేను చూశాను. ఇంత మంచి మనిషి మనసు గెల్చుకున్న నీవెంత అదృష్టవంతురాలివో ఆ మంచి ముత్యాన్ని కాలదన్నిన దురదృష్టవంతురాలివి. నాన్న పోలికలని నన్ను వదిలేసి నాకెంతో అదృష్టాన్ని కల్గించావు. నాన్న యెంచిన కల్మషమెరుగని మంచి మనిషి తన జీవితంలోకి సన్నాహ్వానిస్తూ అతని బాహ్య సౌందర్యానికి ప్రాముఖ్యమివ్వకుండా అతడి ఆహ్వానాన్ని స్వీకరించి అతని పోలికలతో పుట్టిన పాపకు తల్లినయ్యానవిగర్విస్తాను. ఇప్పుడు నాకు ప్రపంచంలోని అందమంతా. లోకంలోని సంపదంతా నా జీవితానికే అర్ధం తెలిపిన నా భర్తలోనూ. నా జీవితానికో పరమార్థం కల్పించిన నా పాపలోనూ తప్ప మరెక్కడా కన్పించదు.

ఇప్పుడు నీమీద నాకే కోపమూలేదు కాకపోతే జన్మనిచ్చిన తల్లిగా నిన్ను ఒక విషయం విన్నవించుకుంటున్నా నా విన్నపం మన్నిస్తావనే ఆశ.



అమరజీవి పులుపుల వెంకటశివయ్య సాహితీ సత్కారం పొందిన 'అమ్మ' నవల అనువాదకుడు శ్రీ కొవ్విడి లింగరాజును ఇటీవల గుంటూరులో శ్రీ కొండేపూడి శ్రీనివాసరావు సత్కరించినప్పటి చిత్రం

జీవితంలో మూడుసార్లు ఎదురు దెబ్బలు తిన్న నీ ఆరోగ్యం బాగులేదని నడక కోల్పోయావని. నా అనే వారెవ్వరూ నీకు లేరని తెల్సిన నాన్న నీ కోసం నిన్ను ఓదార్చడం కోసం నీవు తనకు చేసిన ద్రోహాన్ని. అవమానాన్ని సైతం లెక్కచెయ్యకుండా నీ వద్దకు వస్తున్నారు. కాదని కసిరికొట్టి ఆయన బీటలు వారిన మనసును మరిన్నిముక్కలు చెయ్యకుండా కనీసం ఒక తెలిసినవ్యక్తిగా మానవత్వమున్న మనిషిగా ఆదరించమని అర్ధిస్తున్నాను. ఇదొక్కటే నిన్ను నా తల్లిగా కోరుకునే మొదటి. చివరి కోరిక—

నీవు జన్మనిచ్చిన. నాన్న జీవితాన్నిచ్చిన.

మీ

ప్రేమలత.




ఉత్తరం పూర్తిచేసిన డెబ్బీ మనసు ఆనందం. దుఃఖం కలగలిపిన కల్లోల సాగరమైంది "ఓహ్! శ్రీరాం! నీవు నా కోసం వస్తున్నావా? నీ సీత కోసం వస్తున్నావా! కాదు నేను సీతను కాను.

మన పాపను. కాదు నీ ప్రేమలతను ఎంత అందంగా ఎంతగొప్పగా తీర్చి దిద్దావు శ్రీరామ్! ఈ ఆనందంలో నా కోసం నీ వున్నావనే ఆనందంలో నా గుండె కొట్టుకోవడం మానేస్తుంది శ్రీరామ్!" అతడు వచ్చేసరికి తెలివి తప్పి పడిపోయి ఉంది డెబ్బీ. అతడి సీత.

✻